కుమారి పిక్చర్ ప్యాలెస్
రాజమండ్రి
9-7-60 నుండి ప్రారంభం
సిల్ వి డిమిల్లీ ప్రొడక్షన్స్
ది టెన్ కమాండ్‌మెంట్స్
విస్టావిజన్ టెక్నికలరులో
రేట్లు పన్నుతో
2 49, 1-86 1-50 0-94 0 56
(స్త్రీలు పూర్తిగా నిషేధింపబడినవి)

ట్రాక్టరు కావలెను
24-30 హార్సుపవరుగల ట్రాక్టరు నాలుగు చక్రములు ట్రెలరు (కనీసం 4 టన్నులు) కావలెను అమ్మువారు ఈ క్రింది అడ్రసుకు వివరములు, దర తెలియ చెయ్యవలెను యన్ ప్రభాకరరెడ్డి
అడ్వొకేటు, అనంతపురం

టెండరు నోటీసు

గుంటూరుజిల్లా బాపట్ల తాలూకా చెరుకూరు పంచాయతీ యేరియాలో యీ దిగువ నుదహరించిన పనులు చేయుటకు 1-7-60 తేదీ శుక్రవారం సాయంత్రం 4 గంటల వరకు చెరుకూరు పంచాయతీ ఆఫీసులో సీలు వేయబడిన టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే తీసుకొనబడును టెండర్లు అదే తేదీ సాయంత్రం 4 30 గంటలకు టెండరు దారుల సమక్షమున తెరవబడును టెండరు మరియు తదితర వివరములు ఆఫీసు పనివేళలు వేళలందు తెలిసికొనవచ్చును

వివరము 16 మట్టికోడ్లు వేయుట, ఎస్టిమేట్లు మొత్తం రు 7720/- ధరావతు రు. 390/-, వివరము 1 కల్వర్టు కట్టుట రు 1670/- ధరావతు రు 85

వై యస్ నారాయణరావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
చెరుకూరు పంచాయతి 28-6-60

ఏజెంట్లు కావలెను
ఆర్థనీయమైన డిజైనులలో మా ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజెంట్లు కావలెను మంచి కమీషను వివరాలకు 25 నయాపైసల స్టాంపుతో వ్రాయండి.
Ajanta Art Calendar Mfg Co
P B 255 Madras 1

శ్రీకాస్
దగ్గు ఉబ్బసములకు
దివ్యౌషధము

కోరింత దగ్గు అనే కక్కొయ దగ్గుకు
స్థాకువారి కొంగమార్కు మందు ప్రాణదాన మిచ్చును పిల్లలకు నంత వించు కోరింత దగ్గుకు నిరపాయ మయిన మందు 8 అమావాస్యలు పోవలయునని యేమారవద్దు 8 రోజులలో తప్పకగుణమిచ్చును ఆంధ్రలో అన్ని మందులషాపులలో దొరకును
జే ఎస్ స్టియర్స్ & కో,
మద్రాసు - 1

శూలహరిణి
పరిణామ శూలలకు లేక కడుపు నొప్పులకు ప్రసిద్ధి గాంచిన దివ్యౌషధము పైత్యాధి ఎన్నిసంవత్సరములు నుంచి యున్నను ఎంత సోడా పుప్పు సేవించియున్నను ఏ వయస్సులో యున్నను ఆపరేషన్ లేకనే బాగుపడేయబడును
15 రోజుల మందు ఖరీదు రు 20/ ముందుగా రు 5/ అడ్వాన్సు పంపవలెను
అనుభవ వైద్యశాల
బ్రాంచు 177/ గోవిందప్ప నాయక్ వీధి
మద్రాసు—1
స్టాకిస్టులు జ్యోతి మెడికల్ హాల్
గవర్నరుపేట, విజయవాడ
గిడియాల రామమంతరావు తెనాలి
పద్మనాభ మెడికల్ స్టోర్స్ గుంటూరు

★ఐక్ తూర్పు ఆసియా పర్యటన: లాభనష్టాల బేరీజు

అంతర్జాతీయ ఉద్రిక్త వాతావరణాన్ని సడలించి 'శాంతి' సందేశాన్ని అందించేందుకై అమెరికా అధ్యక్షులు ఐసెన్ హోవర్ ప్రారంభించిన తూర్పు ఆసియా పర్యటన అశాంతి వాతావరణంతో మగిసింది తూర్పు ఆసియాలో ఐక్ పర్యటన వుద్రిక్తతను తగ్గించడానికి తోడ్పడలేదు సరికదా, మరింత పెంచింది జపాన్ - అమెరికా సైనిక సంధిని, ప్రజాభిప్రాయాన్ని ఖాతరు చేయకుండా, ఉభయ ప్రభుత్వాలు ధృవీకరించడంలో ఈ సంధి మరింత ప్రమాదకర పరిస్థితికి అంకురార్పణ చేసింది

తానుపర్యటనకలపెట్టిన ఫిలిప్పైన్స్ జపాన్, తైవాన్, దక్షిణకొరియాలలో ఐక్‌కు ఏ ఒక్కచోటా ఘనస్వాగతం లభించలేదు ఏమైనా లాభించినచోటే దైనా వుందంటే ఫిలిప్పైన్స్ లోనే అక్కడకూడా కార్మికసంఘాలు ఐక్ వ్యతిరేక ప్రదర్శనలకు సన్నద్ధమయాయి గాని, ఫిలిప్పైన్స్ ప్రభుత్వ నిర్బంధ విధానంవల్ల అవి జరుగలేదని మాకందిన వార్తలు తెలుపుతున్నాయి ఫిలిప్పైన్స్ ప్రజలకు ఐక్ ప్రసాదించి వెళ్ళిన బహుమతి—'కమ్యూనిస్టు' ప్రమాదాన్ని ఎదుర్కొనేందుకు ఫిలిప్పైన్స్‌కు ఆధునిక ఆయుధాలను పెద్ద మొత్తాలలో సమకూర్చడమే!

గత సంవత్సరం నవంబరులో ఐసెన్ హోవర్ పదకొండు ఆసియా ఆఫ్రికా దేశాలను (ఇందులో ఎక్కువదేశాలు సైనిక కూటాలలో చేరివున్నవే) సందర్శించినప్పుడు లభ్యమైన స్వాగతమే తూర్పు ఆసియాలోని దేశాలలో కూడా లభిస్తుందని ఆశించారు కాని ఆ యాభంగం పొందక తప్పలేదు ఆశాభంగమని మనమంటున్నాము గాని, అమెరికా ప్రభుత్వ వర్గాలకు తూర్పు ఆసియాలో తమకు లభించిన 'ఆదర, సత్కారాలు' వారికొక అవమానంగా లేవు అలాభావిస్తే ఏమాత్రం యింగితజ్ఞానమున్న వాడైనా, చేసిన తప్పును దిద్దుకొంటాడు, కాని అమెరికావిదేశాంగమంత్రి ఈనెల 22 న సెనెట్ ఉపసంఘంలో మాట్లాడుతూ "తూర్పు ఆసియాలో అమెరికా ప్రతిష్ఠ కొండరకు తన్నంతగా ఏమీ దెబ్బతినలేదు"ని సంతృప్తి వెల్లడించారు అంటే అమెరికా విధానాలు తూర్పు ఆసియాలోనూ తదితరచోట్ల ఎంతెంత పెగటు పుట్టిస్తున్నాయో గుర్తించనిరాకరిస్తున్నారన్నమాట పైగా జపాన్ పర్యటనసందర్భంలో అక్కడి ప్రజా వ్యతిరేకతను సహితం అంచనా కటడంలోకూడా అమెరికా మూర్ఖత్వాన్నే ప్రదర్శించింది ఐక్ జపాన్ పర్యటనను జాయిదాచేస్తూ జపాన్ ప్రభుత్వం ప్రకటించడానికి 24 గంటలు ముందుకూడా ఐక్ తాను జపాన్ పర్యటించి తీరుతాని ప్రకటించారు ఇంతకన్నా తెలివితక్కువ వ్యవహారము, కమ్యూనిజం వ్యతిరేక ఉన్మాదమూ మరోటి ఉండబోదు పైగా ఐసెన్‌హోవర్ తాను పర్యటించిన ప్రతీచోటా, 'స్వేచ్ఛా ప్రపంచ'పు ఔన్నత్యాన్ని పొగడుతూ లేకా, 'కమ్యూనిజం ప్రమాదా'న్ని వివరించి చెప్పలేకా సతియత మైపోయారు కప్పు నూతిలో వున్నంతసేపూ ఇంతకన్నా మరో ప్రపంచం లేదనుకుంటుందట అదేవిధంగా నేటి అమెరికా ప్రభుత్వ విధానాలు కూపస్థ మండూకంలా వున్నాయి

ఐక్ తూర్పు ఆసియా పర్యటన ఇతర దేశాలకు ఆయుధాలు సరఫరా చేయడం, యుద్ధ సన్నాహాలు చేయడానికి, ఉద్రిక్త వాతావరణాన్ని పెంచడానికి తూర్పు ఆసియాదేశాల ప్రజల్ని జానిసలుగా చేసుకోవడానికి ఉద్దేశించబడ్డ దనడంలో సందేహంలేదు అమెరికన్ సామ్రాజ్య వాద శక్తుల ప్రపంచాధిపత్యం కోసం విశ్వప్రయత్నాలు చేస్తున్నారు ఈ ఉద్దేశమే వారికి లేకపోతే హాంగ్, సోమలియా దేశాలచుట్టూ ప్రపంచ వ్యాపితంగా సైనిక స్థావరాలను ఏర్పర్చివుండేవారుకారు ఈ స్థావరాలు రెండు వైపులనుండి మోహరించి వున్నాయి ఒకవైపున యూరప్‌లో నాట్సేనుండి టర్కీ వరకు, ఇటు తూర్పు ఆసియాలో అలాస్కా నుండి పాకిస్తాన్ వరకు అమెరికన్ సామ్రాజ్యవాదులు సైనిక స్థావరాలను నెలకొల్పారు ఇవి నిత్యమూ సోమలియా దేశాలకూ, స్వతంత్ర ఆసియా-ఆఫ్రికాదేశాలకూ ఆందోళన కలిగిస్తున్నాయి ఇక తూర్పు ఆసియా పర్యటనలో భాగంగావున్న దేశాలలోనే చిన్నవి గాని, పెద్దవిగాని మొత్తం 800 సైనిక స్థావరాలకు పైగావున్నాయి వాటిలో ఒక్క జపాన్‌లోనే 250 స్థావరాలకు పైగావున్నాయి ప్రధాన రేవు ప్రాంతాలన్నీ అమెరికా నౌకా స్థావరాలుగా మారిపోయాయి జపాన్ - అమెరికా సైనిక సంధి అన్నా, అది ధృవీకరణ పొందడమన్నా ఆసియా దేశాలు ముఖ్యంగా చైనా, సోవియట్‌లు అతీతగా ఆందోళన చెందడానికి కారణం ఇదే జపాన్‌లో వ్యక్తమైన ప్రజాభిప్రాయాన్ని ధిక్కరించి ధృవీకరించిన సైనిక సంధికి విలువకేవీ ఉండదు ఏమంటే చరిత్రలో ప్రజాగ్రహానికి లేని ఏ పని సాధించి వుండలేదు కాబట్టి కొంతమంది సైనిక సంధి విలువ పోతున్నందుకు భయపడుతున్నారు కూడా అమెరికా గుర్తుపెట్టుకుంటే బాగుంటుంది "వాల్‌స్ట్రీట్ జర్నల్" పత్రిక యిలా వ్రాసింది

"జపాన్ ప్రజల్లో ఉద్రేకాలను రెచ్చగొట్టిన జపాన్-అమెరికా సైనిక సంధి ఎట్టకేలకు ధృవీకరించబడుతుందని న్యూయార్క్‌లో అనేకమంది అధికారులు భావించారు అయితే సైనికసంధి పత్రంయొక్క విలువ మాత్రం త్వరితగతిని పడిపోతుందని వారు భయపడుతున్నారు జపాన్ రాజకీయ సంక్షోభం ఆసియాలో పట్టే గొలుసుంట్టు పరిణామాలకు నాందీప్రస్తావన కావచ్చునని వీరు భావిస్తున్నారు"

(జూన్ 17)

అంతేగాదు, ఈ పత్రిక మరో సత్యాన్నికూడా అంగీకరిస్తోంది విశిష్ట దేశాల ప్రజాబోరాటాలవల్ల అమెరికా దురాక్రమణ సంఘటన పుంజాదులు కదలి పోయాయని అంగీకరిస్తోంది కమ్యూనిస్టు రాజ్యాలచుట్టూ, తనకు మిన్నువిరిగి మీదపడ్డా జంకని మిత్రులు వున్నారని అమెరికా భావించింది కాని ఈ అభిప్రాయంకూడా నెమ్మదిగా సడలిపోతోందని ఆ పత్రిక వ్రాసింది

ఆ విధంగా అమెరికా ప్రభుత్వం జపాన్‌ను ప్రధాన స్థావరంగా చేసుకొని ఆసియాలో తన దురాక్రమణ విధానాన్ని కొనసాగించడానికి యుద్ధ వాతావరణాన్ని సృష్టించడానికి ప్రయత్నిస్తోంది ఆసియా ప్రజలకు కడు జాగరూకులై వుండడం అవసరం ఇంతా విశాల ప్రాతిపదికపై చెప్పాలంటే అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా అన్నివర్గాల ప్రజలతోనూ సమైక్య ప్రజా సంఘటనను నెలకొల్పడం ఎంతో అవసరం

ఆల్జీరియా

ఆల్జీరియా జాతీయవాదులలో ఆల్జీరియా భవితవ్యాన్ని గూర్చి చర్చించడానికి తాను సిద్ధంగావున్నానని ఫ్రెంచి అధ్యక్షులు డిగోల్ ప్రకటించారు పారిస్‌కు జాతీయవాదులను ఆహ్వానించారు ఈ ఆహ్వానాన్ని కైరోలోని ఆల్జీరియా తాత్కాలిక ప్రభుత్వం అంగీకరించడంతో ఆల్జీరియా - ఫ్రెంచి సంబంధాలలో కొత్త పరిణామాలు ధాసువున్నాయి

డిగోల్ ఆల్జీరియా జాతీయవాదులను ఆహ్వానించడం యిదే మొదటిసారి కాదు గత సంవత్సరం కూడా యిటువంటి ప్రకటన ఆ యా నొకటి చేశారు అయితే అప్పటికీ యిప్పటికీ డిగోల్ మాటల్లో పెద్దమార్పు లేదనే చెప్పాలి పోతే ఆల్జీరియా జాతీయవాదులు డిగోల్ ఆహ్వానాన్ని అగీకరించి పారిస్ సంప్రతింపులకు వెళ్ళడానికి కారణం—అడిస్ అబాబాలో సమావేశమవుతున్న ఆఫ్రికా రాజ్యాల మహాసభ ప్రభావం వుంది మహాసభలోని నాలుగు దేశాలు, డిగోల్ ప్రకటనను అవకాశంగా తీసుకుని సాధ్యమైనంత లాభకరంగా సంప్రతింపులకు పూనుకోకడం మంచిదని ఆల్జీరియా తాత్కాలిక ప్రభుత్వంతో చర్చించారు ఆల్జీరియాలో అజ్ఞాత వాసం గడుపుతున్న ఆల్జీరియా కమ్యూనిస్టుపార్టీ కూడా ఒక ప్రకటనచేస్తూ వచ్చిన ఈ అవకాశాన్ని జార విడువ వద్దని తాత్కాలిక ప్రభుత్వ ప్రతినిధులకు విజ్ఞప్తి చేసింది

డిగోల్ ఆల్జీరియాకు "స్వపరిపాలన" హక్కును గుర్తిస్తానని యిక్కడికి సంవత్సరంపైగా చెపుతూ వస్తున్నారు కాని జరిగిందేమీ లేదు ఆల్జీరియాలో ఇటీవల స్థానిక సంస్థలకు ఎన్నికలటూ జరిపారుగాని, వాటిలో అసంఖ్యాకులైన ముస్లిం ప్రజలు పాల్గొనలేదు చివరకు డిగోల్ యొక్క ఈ మాత్రపు 'ఉదారవాద విధానం' కూడానచ్చని ఆల్జీరియాలోని మితవాద ఫ్రెంచివర్గాలకూడా ఎన్నికలను బహిష్కరించాయి సైనిక నిర్బంధంలో ఎన్నికలు జరిగాయి జాతీయవాదులు బహిష్కరించారు ఇప్పుడు రిఫరెండం పేరుతో ఆల్జీరియా భవిష్యత్తును నిర్ణయించాలని చూస్తున్నారు ఇందుకు డిగోల్ "యుద్ధవిరమణ"ను గూర్చి జాతీయవాదులతో సంప్రతించనున్నారని వార్తలు తెలుపుతున్నాయి

అయితే ఆల్జీరియాకు స్వపరిపాలన యివ్వాలంటే గతంలో ఫ్రెంచి ప్రభుత్వం "యుద్ధవిరమణ"కై పెట్టిన షరతులను జాతీయవాదులు అంగీకరిస్తేనే సాధ్యమని నిన్నగాక మొన్నటి పారిస్‌లో ఫ్రెంచి ప్రభుత్వాధికారి ప్రకటించారు అంటే జాతీయవాదులు చేసిన రకరకాల ఆయుధాలు క్రింద పడేసి, డిగోల్ చెప్పినట్లు నడుచుకోవాలన్న మాట ఈ రకమైన వాటన్నిటిని ఆల్జీరియన్లూ గతంలోనూ అంగీకరించలేదు ఇప్పుడూ అంగీకరించరనేది స్పష్టమే ఏమంటే డిగోల్ ఆహ్వానాన్ని అంగీకరించిన వెంటనే ఆల్జీరియా తాత్కాలిక ప్రభుత్వ ప్రధాని అబ్బాస్ ఒక ప్రకటన చేశారు అందులో ఆయన సంప్రతింపుల పేరుతో ఆల్జీరియా స్వాతంత్ర్య పోరాటాన్ని నీరసింపజేసే ప్రెంచి ప్రభుత్వ ప్రయత్నాలను వేటినీ కొనసాగనివ్వమని, అటువంటి సూచనలను అంగీకరించేదిలేదని, యీ విషయంలో పారిస్‌కు వెళ్ళే జాతీయవాదుల ప్రతినిధివర్గం కడు జాగరూకతతో మెలగుతుందనీ చెప్పారు

ఇది వాస్తవం ఆల్జీరియా ప్రజలకు స్వయం నిర్ణయాధికార హక్కును గుర్తించడమేగాదు ఆల్జీరియాకు సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని ప్రకటించాలి ఇదే కోడు డిగోల్ ప్రభుత్వం అంగీకరించి తీరాల్సిన విషయం ఇందులో ఎట్టి తటపటాయింపులూ కూడదు ఆ తరువాతనే 'యుద్ధ విరమణ' సమస్య ఫ్రెంచి ప్రభుత్వాధికారవర్గం ఇంతవరకూ ఆల్జీరియా యుద్ధం ఆరు సంవత్సరాలుగా కొనసాగుతున్నా, లక్షలాది ప్రాణాలు ఇరువైపులా బలికొన్నా ఆల్జీరియా ప్రజలకు జీవనమరణ సమస్యయైన స్వాతంత్ర్యాన్ని గుర్తించ నిరాకరిస్తూ వచ్చారు ఫ్రెంచి సోమలియులు సహితం ఒక దశలో ఆల్జీరియాకు అసలు స్వాతంత్ర్య ప్రదానమే జరుగరాదని వాదించారుకూడా ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ మాత్రం అదినుండే ఆల్జీరియాకు సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని గుర్తించడమొక్కటే ఆల్జీరియా సమస్య పరిష్కారానికి ఏకైక మార్గమని చెపుతూ వచ్చింది అసలు ఆల్జీరియా - ఫ్రాన్స్ ప్రజలకుభయ్యత పెంపొందాలన్నా అదొక్కటే మార్గం

—ప్రసాద్,
జూన్, 28

గ్రంథ సమీక్ష

రాతిమేడ

వెల 1 8 0

రచన వీరాజీ

అవంతి ప్రచురణలు, 434 ఎ - 27 ప్రకాశ్ కైకర్, విజయవాడ 2

కథను ఆకర్షణంతంగా చెప్పగలగటం, వ్రాయగలగటం ఒక కళ కథారూపంలో అనేకమైన మలుపులు కల్పించి, కొత్తపాత్రలను, ఘటనలను నిరంతరం ప్రవేశపెడుతూ-ఆ పైన ఏమిజరుగుతుందో అనే కుతూహలాన్ని కలిగించడం ద్వారా పాఠకుని ఆకట్టే పద్ధతి ఒకటి

సంభాషణా చాతుర్యం, వర్ణనా వైచిత్రి, జీవన చిత్రీకరణ ద్వారా ఆసక్తిని నిలబెట్టి కథ వెంట పాఠకుని నడిపించుకు వెళ్ళే పద్ధతి రెండవది

ఇందులో రెండో పద్ధతి కథనం ఇందుకు లోనైన మనస్తత్వ పరిశీలన అవసరం పాత్ర పోషణకు ఈ పద్ధతి ఎక్కువ సాయపడే మాట నిజమే కాని ఎంతసేపటికీ కథ ఒకటి రెండు పాత్రల చుట్టూ తిరుగుతూ నుండుకు సాగటంలేదే అనే విసుగు పాఠకునిలో కలిగే అవకాశమూ ఉంది

వీరాజీ రచించిన రాతిమేడ రెండో తరహాకు చెందినది భార్య పట్ల ప్రేమతో పాటు, కించిత్తు అనుమానం-భర్తపట్ల గౌరవంతో పాటు కొంచెం స్త్రీ సహజమైన అతిశయంగల జగన్నాథం-సరస్వతుల దాంపత్య జీవితంలో మొదటి ఘట్టం ఇందలి కథా వస్తువు భార్య అందాన్ని పరులు చూడరాదనే భావంతో నిర్మాణమైన రాతిమేడలోకి యిల్లుమార్చి ఒంటిరితనం భరించలేక భార్యకు, చివరకు తనకుకూడా స్థిమితం చెడిపోగా, తిరిగి మొదటి ఇంటికి కాపురం మార్చిన భర్తకథ యిది. మొదటి భాగంలో కథ సరస్వతి జగన్నాథుల చుట్టూ తిరుగుతుంది చివరిభాగంలో, బంగారయతల్లి, మీనాక్షి వంటి మరికొన్ని పాత్రలు ప్రవేశిస్తాయి వీరాజీ రచనలో భాషా సౌకుమార్యంతో పాటు, భావమృదుత్వం, వర్ణనాశాలీన్యం, సహజత్వం - ఉన్నవి కథావస్తువు చాలా చిన్నదైనా, యీ ప్రత్యేకతలు పాఠకునిచే పుస్తకాన్ని ఒక్కబిగువున చదివించగలుగుతాయి

అయితే, చాలా చిన్న పుస్తకాదైనా రచయిత పెద్దఅల్లిక చేస్తున్నాడా అనే సందేహం అక్కడక్కడ కలుగుతుంది అలాంటి సందేహం పాఠకునిలో కలగని పద్ధతిలో కథావస్తువును పెంచి పోషించడం అవసరం

బలరామమూర్తి

శ్రీ దేశిరాజు పెదబాపయ్య

[జీవన స్మృతి, రచన మూలకి]

రచన కామరాజు హనుమంతరావు,

వెల అయిదు రూపాయలు

శ్రీ పెదబాపయ్యగారి అర్థశతాబ్ది వర్ధంతి స్మారక సంపుటిగా ప్రాక్ ప్రతీచీ గ్రంథమాల (రాజమహేంద్రవరం) వారిచే ప్రచురించబడిన ఈ గ్రంథం

"ఆదినుండి ధర్మయోధులగుచు జన్మభూమికొరకు జగముకొరకు నాత్మశక్తులెల్ల నర్పించి ధన్యులైనట్టి ఘనులు"

—కళాసీమకు అలంకారమేనని చెప్పవచ్చును

శ్రీ దేశిరాజు పెద బాపయ్యగారు జీవించినది ఇరవయ్యారున్నర సంవత్సరాలు మాత్రమే అల్పజీవన వ్యవధిలో ఆయన ధర్మ కర్మములయెడ మానవ అమిత విశ్వాసమూ, పట్టుదలా నవ్యాంధ్రనిర్మాణానికిపునాదులు వేసిన సంఘ సంస్కరణవాదయోధులలో

(మిగతా రేపటిలో)

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

ఈ లక్షణం మన జుట్టులోనూ, గోళ్ళలోనూ, చర్మంలోనూ, ఎముకలపైపొరలలోనూ, నరాలతొడుగులలోనూ, కొద్దిగా ఎముకలలోనూ ఉన్నదని చెబుతారు ఇది చిన్న మెదడులోనూ, పెద్ద మెదడు మధ్య సంధానం కలిగించే ధాతువులో ఉండడం మూలంగా, శరీరంలో సిలికాలోపించినవారికి ఆలోచించే శక్తి తగ్గిపోతుందట శరీరంలోనిచెడుపదార్థాన్ని వెలుపలికి తోలే శక్తి ఈ లక్షణానికి ఉన్నదట అందుచేత ఇది లోపించినవారికి తరుపులు త్వరగా సయంకావు కంతులు మొందలైనవి వచ్చి బాధిస్తాయి

సిలికాకుగల "దార్ఢ్యాన్ని" శాస్త్రవేత్తలు అనేక విధాల పరిశోధించాయి ఎక్స్‌రేల సహాయంతో ఈ పదార్థపు అణువుల నిర్మాణాన్ని గమనించారు "సిలికా"ను శాశ్వతం చెయ్యటం అతి దుర్ఘటమైనపని అది ఒత్తిడికి అణగదు, వంగదు, కోతపడదు ఎంతో వేడికి గాని కరగదు కుంపుగా రసాయనిక విక్రియ పొందదు

రసాయన శాస్త్రంలో సిలికానకు ఎప్పుడూ ప్రాముఖ్యం ఉంటూనే ఉన్నది ఇటీవల సిలికాన్ రసాయన శాస్త్రం ఒక ప్రత్యేక శాఖగా రూపొందింది అనేక అద్భుతమైన పరిశోధనలకు అవకాశం ఏర్పడింది

సిలికాన్ భూగర్భంలోని ద్రవంలో సంపాదించుకుంటాయి

జంతువులకు దార్ఢ్యం కలిగించే అస్థిపంజరం గద తొలి పరిణామ దశలలో ఈ అస్థిపంజరం జంతువు పైభాగాన కొనభాగా ఉండేది (గవ్వలు, పత్తులు వగైరా) తరవాత ఈ అస్థిపంజరం శరీరంలో పరికి వెళ్ళిపోయింది మనుష్యుల అస్థిపంజరాలలో "కాల్షియమ్ ఫాస్ఫేట్" అనే పదార్థం ఊటుంది (ద్వాదశలవణ చికిత్సలో ఎముకలకు సంబంధించిన వ్యాధులకు ఈలవణాన్నే ఉపయోగిస్తారు) కొన్ని జలచరాల అస్థిపంజరాలు సిలికాతోకూడా తయారవుతాయి

మన శరీరాలకుకూడా సిలికా అవసరం అది మన ఆహారంలో తక్కువైనట్లయితే శరీరతత్వం సరిగాఉండదు

ఇప్పుడు స్ఫటికశిలను ఇంజనీరింగు పరిశ్రమలలో ఉపయోగపడుతున్నది. స్ఫటికపు పలకలను రేడియోలో ఉపయోగిస్తున్నారు

స్ఫటిక శిలను కృత్రిమంగా తయారు చెయ్యటానికి రసాయన శాస్త్రవేత్తలు ప్రయత్నిస్తున్నారట స్ఫటికం ఎన్నో విధాల మనకి ఉపయోగపడుతుంది దానిలో ఎంతో అందమైన గృహోపకరణాలు తయారు చేయవచ్చు వేడికి పగిలిపోని గాజులాటి వంటపాత్రలు తయారు చేయవచ్చు స్ఫటికపు దారాలతో అందమైన దుస్తులు చేయవచ్చు

1100 సంవత్సరాలనాటి "టూత్ బ్రష్"లు

ఈనాడు మీకు దుకాణాలలో కనబడే 'టూత్ బ్రష్'లకు పదకొండు వందల సంవత్సరాల చరిత్రఉన్నదంటే నమ్ముతారా! క్రీ॥ శ॥ 959 లోనే చైనీయులు యిప్పుడు మనకుబజార్లలో అమ్మబడే లాంటి టూత్ బ్రష్‌లను ఉపయోగిస్తూ వచ్చారు ఈమధ్య టియోగాజవంశీయుల గోరీలలో (951 958 క్రీ॥ శ॥) రెండు టూత్ బ్రష్‌లు కనుగొన బడ్డాయి అవి రెండూ సరిగ్గా యిప్పటి టూత్ బ్రష్‌ల రూపంలోనే ఉన్నాయి వాటి పిడులు దంతంతో తయారు చేయబడ్డాయి

ఆర్థికరంగం

విదేశ వర్తకంలో నూతనాధ్యాయం

తెరచిన "రూపాయి ఖాతా"

అంతర్జాతీయంగా తయారైన విదేశ మారకం సమస్యనుండి భారతదేశం బైటపడేందుకు తోడ్పడటమేగాక అసలు మన విదేశవ్యాపారంలోనే నూతనాధ్యాయాన్ని తెచ్చింది- "రూపాయిఖాతా" ఈ "రూపాయి ఖాతా"కు నాందీ ప్రస్తావన చేసింది సోవియట్ యూనియన్

"రూపాయిఖాతా" చరిత్ర ఇది ఇంతవరకు మనం విదేశాలతో వర్తకం చేసుకోవాలంటే, బ్రిటిష్ సామ్రాజ్యం క్రింద వలసదేశంగా ఉండటం అతరువాత శాసనస్వేచ్ఛలో అంతర్భాగంగా ఉండడం-వలన విదేశ మారకానికి బ్రిటిష్ పౌండ్ స్టెర్లింగే దిక్కు స్టెర్లింగుద్వారానే అమెరికా డాలరుతో మారకం, యితర దేశాలనాణెములతో మారకం ఇది భారతదేశ ఆర్థిక పరాధీనతకు చిహ్నం, అంతర్జాతీయ ఈ వ్యాపార రంగంలో భారతదేశానికి అతి క్లిష్టమైన పద్ధతిలో వ్యాపార లావాదేవీలు జరగడానికి కారణం

మన విదేశవర్తకానికి బ్రిటన్‌లోని స్టెర్లింగ్ నిల్వలే దిక్కు అవడంవలన విదేశ వ్యాపారంలో స్వతంత్ర విధానాలు అవలంబించడానికి, వ్యాపార ఒప్పందాలు చేసుకోడానికి అవకాశంలేక పోయింది

1953 డిసెంబరులో సోవియట్‌తోను, ఆ తరువాత వివిధ సోమలిస్టు దేశాలతోను చేసుకొన్న వర్తక ఒడంబడికలతో భారతదేశానికి ఈ పరాధీన స్థితితొలిగే దశ ప్రారంభమైంది

విదేశ మారకానికి తమపై ఆధారపడి ఉండటంవలన, అంతవరకు భారతదేశ పరిశ్రమాభివృద్ధికి కావలసిన యంత్రాలను ఇవ్వకుండా ఇంగ్లండు, అమెరికాదేశాలు తొక్కిపెట్టగల్గాయి సోవియట్ తోను, సోమలిస్టు దేశాలతోను వర్తక ఒడంబడికల వలన యీ కీలక యంత్రాలను భారతదేశం దిగుమతి చేసుకోగల్గింది ఇందువలన భారతదేశంలో కీలక పరిశ్రమల స్థాపనకు మార్గం యేర్పడింది ఇది దేశ ఆర్థిక రంగంలో నూతన పరిణామానికి అనగా వలస ఆర్థికవిధానంనుండి స్వతంత్ర ఆర్థిక వ్యవస్థా నిర్మాణానికి దోవ తీసింది

పోతే ఇక విదేశవ్యాపార రంగంలో భారతదేశానికి స్వతంత్ర ప్రతిపత్తి కల్గించడానికి సోమలిస్టుదేశాలు చేసిన మహోపకారం మన జాతీయ "రూపాయిని" చరిత్రలో తొలి పాఠాగా గుర్తించి రూపాయలలోనే ఇచ్చి పుచ్చుకోడానికి అంగీకరించడం సోవియట్ నుండి దిగుమతి అయిన సామగ్రులకు భారతదేశం రూపాయి జాబితం చెల్లిస్తుంది భారతదేశం సోవియట్‌కు ఎగుమతిచేసే సరుకులకు ఆ రూపాయి నిల్వలనుండే సోవియట్ డబ్బు చెల్లిస్తుంది

ఈ విధంగా 'రూపాయిని' మాని సత్వంనుండి సోవియట్ విడిపించింది అనే విధంగా ఇతర కమ్యూనిస్టు రాజ్యాలుకూడా "రూపాయిఖాతా"కు అంగీకరించాయి కనుక ఈ రాష్ట్రాలు తరబడి అంతర్జాతీయ వ్యాపారంలో భారతదేశానికి లేని స్వాతంత్ర్యం లభించింది అంతవరకు మనం ఎగుమతిచేసే సరకులకు ఇంగ్లండు, అమెరికా మొదలైన పెట్టుబడిదారీ దేశాలు దయాధర్మభిక్షంగా యిచ్చిన రేటుకే మనవద్దకొంటే కద్దులేకపోతే లేదు ఇప్పుడు పోటీ దుకాణం ఏర్పడటం వలన మన సరకులు సోమలిస్టు దేశాలకు ఎగుమతి చేసుకోవచ్చునన్న ధీమా ఏర్పడింది

అంతేకాదు పెట్టుబడిదారీదేశాలతో వర్తకరీత్యాయుడిపడి ఉన్నప్పుడు ఆ దేశాలలో ప్రతిపది సంవత్సరాలకొక్కసారి ఆర్థిక మాంద్యంలో మనంకూడ విధిగా ముల్గిపోవలసిన స్థితిఏర్పడింది

"రూపాయిఖాతా" తెరిచిన తర్వాత మన విదేశ వ్యాపారంలో వచ్చిన గుణాత్మకమైన మార్పు క్రింది అంకెలు చూస్తే స్పష్టపరుతుంది

1950-51 లో సోవియట్ నుండి మనం చేసుకున్న దిగుమతులు రు 28 లక్షలు, సోవియట్‌కు మనం చేసిన ఎగుమతులు రు 18 కోటి 84 లక్షలు తదిగుమతి ఎగుమతులు 1958లో రూపాయి ఖాతా తెరిచినతర్వాత అత్యంతవేగంగా అభివృద్ధిచెంది 1957 నాటికి రు 17 కోటు, 1958 నాటికి రు 27 కోట్లు 1959 నాటికి 28 కోట్లకు పెంపొందాయి మిగిలిన సోమలిస్టు దేశాలకుకూడా మన మనఎగుమతులు గణనీయంగా పెరిగాయి

1957-59 సంవత్సరాలలో జపాన్ చైకోస్లోవేకియాలో రు 8 కోట్ల 78 లక్షల నుండి రు 4 కోట్ల 81 లక్షలకు పోలాండ్‌లో రు 8 కోట్ల 70 లక్షలనుండి 8 కోట్ల 62 లక్షలకు పోలాండ్‌లో రు 1 కోటి 15 లక్షలనుండి 3 కోట్ల 22 లక్షలకు తూర్పుజర్మనీలో రు 80 లక్షలనుండి 70 లక్షలకు రుమేనియాలో రు 50 లక్షలనుండి ఒక కోటి 60 లక్షలకు మన ఎగుమతులు పెరిగాయి

ఇక సమయంలో డాలరు ప్రాంతానికి (అమెరికా, కెనడా స్టెర్లింగ్ ప్రాంతానికి (ఆస్ట్రేలియా, న్యూజిలాండు, బర్మా, సింగపూరు, మలయా, కెన్యా, పాకిస్తాన్, సింహళం) మన ఎగుమతులు తగ్గాయి

డాలరు ప్రాంతానికి 1957 లో మన ఎగుమతులు రు 145 కోట్ల 79 లక్షలు అంటే 1959 సంవత్సరానికి 110 కోట్ల 44 లక్షలకు పడిపోయాయి స్టెర్లింగ్ ప్రాంతానికి 1957 లో మన ఎగుమతులు 89 కోట్ల 18 లక్షలంటే 1959 సంవత్సరంలో రు 81 కోట్ల 41 లక్షలయ్యాయి

యూరోపియన్ స్వేచ్ఛా వర్తక ప్రాంతానికి (ఇంగ్లండు, స్వీడన్, నార్వే, స్విట్జర్లండ్, డెన్మార్క్, ఆస్ట్రియా, పోర్చుగల్) ఎగుమతులు 167 కోట్లనుండి 174 కోట్లకు పెరిగాయి ఆ దేశాల నుండి దిగుమతులు రూ 282 కోట్ల 70 లక్షల నుండి, రూ 177 కోట్ల 28 లక్షలకు ఘడిపోయాయి

సోమలిస్టు దేశాలతో ఏ మేరకు మన విదేశ వర్తకం పెంచుతే నల్లు కామా ఆ మేరకు మన స్వతంత్ర ఆర్థిక విధానబలపడుతుందని ఈ కొద్దిసంవత్సరాల చరిత్ర రుజువుచేసింది తృతీయ ప్రణాళికకు సోవియట్ ఇతర సోమలిస్టు దేశాలు పెద్దయెత్